**విలేఖరులు కావలెను**

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం.. మా జన సముద్రం.. ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం.. అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 19 మంగళవారం, ఏప్రిల్ 23, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8


## త్వరలో రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ చేయబోతున్నాం: రేవంత్‌రెడ్డి

### తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కట్టి తీరుతామన్న ముఖ్యమంత్రి

### మోదీ, కేడీ పదేళ్లు అధికారంలో ఉండి ఏం చేయలేదని విమర్శ

### 5 గ్యారెంటీలను అమలు చేశాం... మిగతా హామీలను కూడా అమలు చేస్తాం: సీఎం



త్వరలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయబోతున్నామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ జన జాతర సభలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ... తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును కట్టి తీరుతామన్నారు. ఇందుకోసం మహారాష్ట్ర ప్రభుత్వంతో చర్చలు జరుపుతున్నామని.... అక్కడి ముంపు ప్రాంతాలపై ప్రభుత్వాన్ని ఒప్పిస్తామని హామీ ఇచ్చారు. మోదీ, కేడీ పదేళ్లు అధికారంలో ఉండి ఏమీ చేయలేదని విమర్శించారు. నష్టాల్లో ఉన్న ఆర్టీసీకి కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలిచిందన్నారు. అధికారంలోకి వస్తే ప్రజల ఖాతాల్లో డబ్బులు వేస్తామని ప్రధాని మోదీ చెప్పారన్నారు. జన్ ధన్ ఖాతాలో డబ్బులు ఏమయ్యాయి? అని ప్రశ్నించారు. ఐదు గ్యారెంటీలను అమలు చేశామని... మిగతా హామీని కూడా అమలు చేస్తామని పేర్కొన్నారు. ఆదిలాబాద్‌లో యూనివర్సిటీని ఏర్పాటు చేస్తామన్నారు. తెలంగాణలో ప్రజాపాలన ప్రారంభమైందని... అన్ని వర్గాలు సంతోషంగా ఉన్నాయన్నారు. పేదలకు అండగా నిలబడిన వారికి కాంగ్రెస్ పార్టీలో అవకాశాలు ఉంటాయని పేర్కొన్నారు. ఇక్కడి నాగోబా జాతరకు రూ. 6 కోట్లు కేటాయించాలని నిర్ణయించినట్లు చెప్పారు. కుప్టి ప్రాజెక్టును పూర్తి చేసి ఆదిలాబాద్‌ను సస్యశ్యామలం చేస్తామన్నారు.

**కవిత, అర్వింద్‌లు నిజామాబాద్ ప్రజలను మోసం చేశారు**

నిజామాబాద్ నుంచి 2014లో ఎంపీగా గెలిచిన కవిత ఏం చేశారో చెప్పాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. నిజామాబాద్ పాత కలెక్టరేట్ మైదానంలో కాంగ్రెస్ బహిరంగ సభలో పాల్గొన్న ముఖ్యమంత్రి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితతో పాటు స్థానిక ఎంపీ, బీజేపీ నేత ధర్మపురి అర్వింద్‌పై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. నిజామాబాద్ ప్రజలను వీరిద్దరూ మోసం చేశారని విమర్శించారు. ఈ నియోజకవర్గానికి కవిత ఏం చేశారు? అని ప్రశ్నించారు. అందుకే నిజామాబాద్ ప్రజలు ఆమెను ఓడించారన్నారు. కవిత ఎంపీగా ఉన్నప్పుడు ఇక్కడి రైతులను పట్టించుకోలేదన్నారు. మరోవైపు ధర్మపురి అర్వింద్ స్పైసిస్ బోర్డు తీసుకువచ్చి పసుపు బోర్డుగా చెబుతున్నారని మండిపడ్డారు. ఇక్కడి రైతులు అందరూ ప్రతి విషయాన్ని గమనిస్తున్నారన్నారు. ఇండియా కూటమి గెలిస్తే పసుపు బోర్డు తీసుకు వస్తామని హామీ ఇచ్చారు. సెప్టెంబర్ 17లోగా బోధన్ షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తామన్నారు. రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీచేసి వారి రుణం తీర్చుకుంటామని పేర్కొన్నారు. నిజామాబాద్ లోక్ సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డికి ఓటు వేస్తే రేవంత్ రెడ్డికి వేసినట్లేనని... ఇచ్చిన హామీలు నెరవేర్చే బాధ్యత తనదే అన్నారు.



## రాప్తాడు అసెంబ్లీ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన ఏకిల రవి వర్మ

జనసముద్రం న్యూస్,అనంతపురం,రాప్తాడు,ఏప్రిల్ 22: అనంతపురం జిల్లా రాప్తాడు అసెంబ్లీ స్థానానికి ఆత్మకూరు కు చెందిన ఈ.రవివర్మ స్వతంత్ర అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేశారు. ఈ సందర్భంగా రవివర్మ జనసముద్రం న్యూస్ విలేఖరి తో మాట్లాడుతూ పార్టీలకు,కులమతాలకు అతీతంగా ప్రజాసేవ చేస్తానని తెలిపారు, ఈ కార్యక్రమం లో కదిరబ్బ లక్ష్మన్న, వెన్నపూస శ్రీకాంత్ రెడ్డి ,వేణు గోపాల్ రెడ్డి,ఏకిల సోమ శేఖర్, ఏకిల రామచంద్ర,రాయపాటి త్రిలోక్ , వేల్పుల లోకేష్ బాబు, ఉప్పర అజయ్ కుమార్ , ఎర్రగుంట్ల ఉగేందర్ రెడ్డి మరియు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు



## గుజరాత్‌లో సూరత్ లోక్‌సభ స్థానం బీజేపీకి ఏకగ్రీవం

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హెూంమంత్రి అమిత్ షా సొంత రాష్ట్రం గుజరాత్ లో బీజేపీకి ఎంత పట్టు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. తాజాగా, గుజరాత్ లోని సూరత్ లోక్ సభ స్థానం బీజేపీకి ఏకగ్రీవమైంది. సూరత్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి ముఖేశ్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు రిటర్నింగ్ అధికారి ప్రకటించారు. సూరత్ లో ఇద్దరు కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లను అధికారులు తిరస్కరించడం, మిగతా ఎనిమిది మంది ఇతర పార్టీల అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరించుకోవడం వంటి పరిణామాలతో ముఖేశ్ దలాల్ ఎన్నిక ఏకగ్రీవమైంది. దేశంలో సార్వత్రిక ఎన్నికలు ఏడు దశల్లో జరగనుండగా, గుజరాత్ లో మే 7న మూడో దశలో పోలింగ్ జరగనుంది. సూరత్ ఎంపీ స్థానంలో బీజేపీ తరఫున ముఖేశ్ దలాల్, కాంగ్రెస్ నుంచి నీలేశ్ కుంభానీ బరిలో దిగారు. ఆయనకు సబ్ స్టిట్యూట్ గా సురేశ్ పద్సాలాను కాంగ్రెస్ పార్టీ సిద్ధంగా ఉంచింది. అయితే వివిధ పరిణామాలతో కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లు రద్దయ్యాయి. దాంతో, బీజేపీ అభ్యర్థికి పోటీ లేకుండా పోయింది. ముఖేశ్ దలాల్ ఏకగ్రీవంపై గుజరాత్ బీజేపీ చీఫ్ సీఆర్ పాటిల్ సోషల్ మీడియాలో స్పందించారు. "సూరత్ స్థానం నుంచి ముఖేశ్ దలాల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సూరత్ నుంచి ప్రధాని నరేంద్ర మోదీకి తొలి కమలాన్ని బహూకరిస్తున్నాం. ముఖేశ్ దలాల్ కు శుభాకాంక్షలు" అంటూ ట్వీట్ చేశారు. సూరత్ లోక్ సభ నియోజకవర్గంలో ఏకగ్రీవం చోటుచేసుకోవడంపై రిటర్నింగ్ అధికారి సౌరభ్ పార్థీ ఫోన్ ద్వారా స్పందించారు. "విజయవంతంగా నామినేషన్లు దాఖలు చేసిన ఎనిమిది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహరించుకున్నారు. దాంతో దలాల్ ఎలాంటి పోటీ లేకుండా ఎంపీగా ఎన్నికయ్యారు" అని వెల్లడించారు.

## తప్పుడు కేసులు పెట్టి వేధించిన అధికారులను ఉద్యోగాల నుంచి తొలగిస్తాం: నారా లోకేశ్



వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా వేలాది మంది యువతులు అదృశ్యమయ్యారని... తమ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత మిస్ అయిన యువతుల ఆచూకీ కనుక్కొని వారి కుటుంబ సభ్యులకు అప్పగిస్తామని నారా లోకేశ్ హామీ ఇచ్చారు. విపక్ష పార్టీల నేతలు, కార్యకర్తలపై తప్పుడు కేసులు పెట్టి వేధించారని... తప్పుడు కేసులు పెట్టిన అధికారులపై న్యాయ విచారణ జరిపిస్తామని, తప్పు చేసిన అధికారులను ఉద్యోగాల నుంచి తొలగిస్తామని వార్నింగ్ ఇచ్చారు. తమ ప్రభుత్వం వచ్చిన వెంటనే ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన వేతనాలు అందిస్తామని చెప్పారు. ప్రభుత్వాలు మారినప్పుడల్లా రాష్ట్రం నుంచి పరిశ్రమలు తరలి పోకుండా ప్రత్యేకమైన చట్టాన్ని తీసుకొస్తామని తెలిపారు. పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు ఇచ్చే రాయితీలను చట్టబద్ధం చేస్తామని అన్నారు. మంగళగిరి మండలం కాజాలోని ఏఆర్ అపార్ట్ మెంట్ వాసులతో లోకేశ్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పైవ్యాఖ్యలు చేశారు.



## పులివెందులలో సీఎం జగన్ తరఫున సెట్ నామినేషన్ దాఖలు

వైఎస్సార్ : పులివెందులలో వైఎస్సార్‌సీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తరఫున నామినేషన్ దాఖలు అయ్యింది. మున్సిపల్ వైస్ ఛైర్మన్ వైఎస్ మనోహర్ రెడ్డి పులివెందుల ఎన్నికల అధికారికి సోమవారం సీఎం జగన్ తరఫున ఒక సెట్‌తో కూడిన నామినేషన్ పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ వరప్రసాద్, వైఎస్సార్‌సీపీ నేతలు జనార్ధన్ రెడ్డి పాల్గొన్నారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తరఫున ఇవాళ ఒక సెట్ నామినేషన్ వేశాం. ఈ నెల 25వ తేదీ ఆయనే స్వయంగా వచ్చి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేస్తారు. 25వ తేదీ ఇక్కడ బహిరంగ సభ ఉంటుంది. మధ్యాహ్నం తర్వాతే ఆయన నామినేషన్ వేస్తారు. రాష్ట్రంలో 70 శాతం ప్రజలు సీఎం జగన్ వైపే మళ్లీ చూస్తున్నారు. రెండోసారి ఆయన్ని ముఖ్యమంత్రిని చేసేందుకు సిద్ధంగా ఉన్నారు అని వైఎస్ మనోహర్‌రెడ్డి అన్నారు. ప్రస్తుతం సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్రలో ఉన్నారు. ఈ యాత్ర రాష్ట్రవ్యాప్తంగా 2 వేల కిలోమీటర్లు యాత్ర పూర్తి చేసుకుంది. ఇప్పటివరకు 21 జిల్లాలో సాగింది. బస్సు యాత్ర ముగిసిన వెంటనే.. మరో సెట్‌తో సీఎం జగన్ స్వయంగా పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గానికి నామినేషన్ వేస్తారు. ఈ నెల 25వ తేదీన నామినేషన్ల దాఖలు చివరి తేదీ అని తెలిసిందే.



## వైజాగ్ లో విజవంతంగా ముగిసిన మేమంతా సిద్ధం బస్ యాత్ర

జనసముద్రం న్యూస్,విశాఖపట్నం,ఏప్రిల్22, విశాఖలో వైయస్సార్ కాంగ్రెస్స్ పార్టీ ఆద్వర్యంలో మేమంతా సిద్ధం బస్ యాత్ర విజయవంతం గా ముగిసింది,పెందుర్తి నుంచి మొదలయిన బస్ యాత్ర వేపగుంట,నాయుడు తోట,గోపాలపట్నం, యన్ ఎ డి, మర్రిపాలెం, కంచారపాలెం, తాటిచెట్ల పాలెం,రైల్వే న్యూ కొలనీ,అక్కయ్య పాలెం, దొండపర్తి,నరసింహ నగర్,గురుద్వారా జంక్షన్, మద్దిల పాలెం,ఇసకతోట ప్రాంతాల గుండ ఎంవిపి కొలనీ ప్రాంతానికి చేరుకుంది,,అక్కడ రోడ్ షో అనంతరం నైట్ క్యాంప్ ఎండాడ ప్రాంతానికి ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి చేరుకోవడం తో మేమంతా సిద్ధం బస్ యాత్ర ముగిసింది,, ఈ యాత్రలో అధిక సంఖ్యలో ప్రజలు,పాల్గొన్నారు,, వేపగుంట,గోపాలపట్నం, పెట్రోల్ బంక్, కంచర పాలెం,రైల్వే న్యూ కాలని,అక్కయ్య పాలెం మైన్ రోడ్డు,యంవిపి కోలని ప్రాంతాలు అధిక జన సందోహం తో ఒక పెద్ద సునామీలా నిండి పోయాయి,, ప్రజలు స్వచ్ఛందంగా అధిక సంఖ్యలో మేమంతా సిద్ధం బస్ యాత్రలో పాల్గొనడం విశేషం,ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి తమలాంటి పేద ప్రజల అభ్యున్నతికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థులు ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికలలో తిరుగులేని విజయాన్ని సాధించి తిరిగి అధికారం లోకి రావాలని కోరు కుంటున్నామని చాల మంది ప్రజలు చెప్పారు,,మేమంతా సిద్ధం బస్ యాత్రలో విశాఖ లోక్సభ అభ్యర్థి బొత్స ఝూన్సీ,పెందుర్తి శాసనసభ నియోజక వర్గ అభ్యర్థి ఆదీప్ రాజ్,పశ్చిమ నియోజకవర్గ అభ్యర్థి ఆడారి అనందకుమార్,ఉత్తర నియోజకవర్గ అభ్యర్థి కే కే రాజు,దక్షిణ నియోజక వర్గ అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్,తూర్పు నియోజక వర్గ అభ్యర్థి యం యం వివి సత్యనారాయణ,వార్డ్ కార్పొరేటర్లు,అభిమానులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు,,





## నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవారు అనే పదం లేకుండా చేస్తా. చింతమనేని ప్రభాకర్ వెల్లడి

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 22 దెందులూరు ఎమ్మార్వో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినా అనంతరం మీడియాతో మాట్లాడిన చింతమనేని ప్రభాకర్:మీ అందరి ఆశీస్సులతో దెందులూరు ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశానునియోజకవర్గం నలుమూలల నుంచి ఎంతో అభిమానంతో వేలాదిగా తరలి వచ్చిన ప్రతి ఒక్క టిడిపి, బిజెపి, జనసేన నాయకులు కార్యకర్తలు అభిమానులకు నా కృతజ్ఞతలుమీ అందరి యొక్క ఆశీస్సులతో మంచి విజయం సాధించి దెందులూరు ఎమ్మెల్యేగా మూడోసారి అసెంబ్లీలోకి అడుగుపెట్టబోతున్నందుకు సంతోషంగా ఉందిఈనాడు దెందులూరు నియోజకవర్గం మొత్తం అస్తవ్యస్తంగా ఉంది – ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి రాగానే నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు సాగునీరు త్రాగునీరు అందిస్తాం"మౌలిక వసతులు లేకుండా ఆస్తవ్యస్తంగా నిలిచిపోయిన పేదల ఇళ్ళ నిర్మాణం ప్రక్రియను తిరిగి పూర్తిస్థాయిలో చేపడతాం – నియోజకవర్గంలో ఇల్లు లేని పేదవారు అనే పదం లేకుండా చేస్తాం పార్టీలకు, కుల మతాలకు అతీతంగా నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి అన్నగా ఒక తమ్ముడిగా ఒక బిడ్డగా వారి కష్టంలో, అవసరంలో ప్రభుత్వం తరపున, వ్యక్తిగతంగా అన్ని విధాల నేను అండగా ఉంటాను. దెందులూరు నియోజకవర్గాన్ని, రాష్ట్రాన్ని మా ప్రభుత్వం అభివృద్ధి చేస్తుంది అనే నమ్మకం మా పట్ల మీకు ఉంటే మీడియా వారు కూడా మాకు అండగా నిలిచి సహకరించాలని మీడియా ప్రతినిధులను సైతం కోరిన చింతమనేని ప్రభాకర్



## వైసీపీ పార్టీని వీడి టీడీపీ లోకి చేరిక

జనసముద్రంన్యూస్,ఏప్రిల్22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల. మాచర్ల మండలంలోని జమ్మలమడక గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కూరాకుల చిన్న మల్లయ్య జూలకంటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో టిడిపిలో చేరడం జరిగింది . ఈ కార్యక్రమంలో జమ్మలమడక మాజీ సర్పంచ్ గుబ్బూరి సుబ్బయ్య, కాపు నియోజకవర్గ అధ్యక్షుడు పసుపులేటి బ్రహ్మనాయుడు, గుండాల శ్రీనివాసరావు యాదవ్, పోచిమళ్ళ బాబు, కూరాకుల కోటేశ్వరరావు, మాజీ సర్పంచ్ కోటేశ్వరావు, దుర్గంపూడి అంజిరెడ్డి ,వట్టెం నరసింహారావు, కూరాకుల ఆదినారాయణ , దుర్గంపూడి వెంకట్రామిరెడ్డి, ఓబులు శెట్టి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణం లో ఏలూరు పార్లమెంటు ఎంపీ అభ్యర్థి పుట్టా మహేష్ యాదవ్ నామినేషన్ దాఖలు చేశారు







జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా రిపోర్టర్ ఏప్రిల్ 22 ఏలూరులో ఈరోజు పండుగ వాతావరణం నెలకొంది.. ఏలూరు పార్లమెంటు NDA ఎంపీ అభ్యర్థి శ్రీ పుట్టా మహేష్ యాదవ్ గారు ఈరోజు నామినేషన్ దాఖలు చేశారు.. ముందుగా ఏలూరు పాత బస్టాండ్ వద్దకు చేరుకుని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు..అనంతరం జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల మహిళలు వారికి హారతులిచ్చారు.. ఉమ్మడి పార్టీల నాయకులు పెద్ద ఎత్తున చేరుకుని భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు.. అనంతరం పాత బస్టాండ్ వద్ద నుండి భారీ ర్యాలీగా బయలుదేరారు.. కూటమికి మద్దతుగా ఈ ర్యాలీలో భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.. అడుగడుగునా భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికుతూ బ్రహ్మరథం పట్టారు.. ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ ప్రజలు ప్రతి ఒక్కరూ కూడా తమ యొక్క రెండు అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి ఏలూరు పార్లమెంటు ఎంపీగా పుట్టా మహేష్ యాదవ్ గారిని, MLA గా బడేటి చంటి గారిని గెలిపించాలని కోరారు.. అనంతరం కలెక్టర్ ఆఫీస్ లో నామినేషన్ దాఖలు చేశారు..ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా టిడిపి జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, ఏలూరు అసెంబ్లీ కూటమి అభ్యర్థి బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, పోలవరం కూటమి అభ్యర్థి చిర్రి బాలరాజు, బిజెపి నాయకులు అంబికా కృష్ణ,మాలతీ రాణి, మాజీ ఊడ చైర్మెన్ టిడిపి నాయకులు మధ్యాహ్నపు బలరాం హాజరయ్యారు.. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో జనసేన, తెలుగుదేశం, బిజేపీ పార్టీల నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు, అశేష ప్రజానీకం పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే కోడాలి నానికు బిగ్ షాక్ - మరో కిలక నేత అవుట్ - టిడిపి అభ్యర్థి వెనిగండ్ల రాము సమక్షంలో టిడిపిలో చేరిన సీనియర్ వైసీపీ నాయకుడు గుడివాడ నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు దారం నరసింహారావు



జనసముద్రం న్యూస్ గుడివాడ ప్రతినిధి సుబ్రహ్మణ్యం. ఏప్రిల్.22. గుడివాడ టిడిపి కార్యాలయం (ప్రజా వేదిక) లో నిర్వహించిన కార్యక్రమంలో మాజీ మంత్రి పిన్నమనేని వెంకటేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, మున్సిపల్ మాజీ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జితో కలిసి దారం నరసింహారావు, బీసీ నాయకుడు కర్నాటి రాంబాబుకు పార్టీ కండువాలు కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన రాము. ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే గుడివాడలో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులు ప్రారంభిస్తాం వెనిగండ్ల రాము పాయింట్స్ గుడివాడ పట్టణంలోనే కాకుండా నియోజకవర్గంలోని మూడు మండలాల్లో బీసీ కమ్యూనిటీ హాల్స్ నిర్మిస్తామని హామీ ఇస్తున్నా. బీసీలకు తెలుగుదేశం పార్టీ ఎల్లపుడూ అండగా నిలుస్తుంది, పార్టీకి బీసీలు వెన్నెముక్క. వైసీపీ ప్రభుత్వం బీసీలను అన్నివిధాలుగా మోసగించి వారి అభివృద్ధిని మరింత కుంటుపడేలా చేసింది.బిసిల అభివృద్ధికి కేటాయించాల్సిన నిధులను పక్కదారి పట్టించడంతో పాటుగా వారిపై జరుగుతున్న దాడులను అరికట్టడంలో ప్రభుత్వ చర్యలు శూన్యం.టిడిపి బీసీ విదానాలు నచ్చి పెద్ద సంఖ్యలో బీసీ సోదరులు టిడిపిలో చేరుతున్నారు.బీసీ డిక్లరేషన్ చరిత్రాత్మకం-రాష్ట్రంలోని అన్ని వర్గాల బీసీ సోదరులకు ఎంతో మేలు జరుగుతుంది.ప్రభుత్వ అసమర్థ విధానాలతో చిన్న వృత్తులు చేసుకునే బీసీ సోదరులు తీవ్రంగా నష్ట పోతున్నారు.డిక్లరేషన్ ద్వారా చిరు వ్యాపారులు, చేతి వృత్తిదారుల అభివృద్ధి సాధ్యమవుతుంది.బీసీ సోదరులందరు చంద్రబాబుకు మద్దతుగా నిలుస్తున్నడం సంతోషకరం.దారం నరసింహారావు పాయింట్స్ రాష్ట్రంలో ,గుడివాడలో 5ఏళ్లుగా బీసీ వర్గాలకు అన్యాయం జరుగుతుందిఇచ్చిన మాటను స్థానిక ఎమ్మెల్యే నిలబెట్టుకోవడం లేదు.బీసీలకు హామీలు ఇస్తున్నారు కానీ అమలు చెయ్యడంలేదు గుడివాడలో లక్షకు పైగా ఉన్న బీసీలకు కమ్యూనిటీ హాల్ కోసం బీసీ సంఘం ద్వారా ఎంతో కృషి చేస్తున్నాం. కమ్యూనిటీ హాల్ ఫైల్ 6నెలలుగా కమిషనర్ కార్యాలయం దాటి ముందుకు వెళ్ళని పరిస్థితి. ఎన్డీఏ కూటమిలో 6నెలల్లో బీసీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తామని హామీ ఇవ్వడం సంతోషకరం. ఈ కార్యక్రమంలో గుడివాడ, రూరల్, నందివాడ, గుడ్లవల్లేరు మండలాల టిడిపి అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళి, దానేటి సన్యాసిరావు, కొసరాజు బాపయ్య చౌదరి, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# "హెూం ఓటింగ్ " సద్వినియోగం చేసుకోవాలి

### దరఖాస్తు చేసుకునేందుకు నేడే తుది గడువు. జిల్లా కలెక్టర్ వెల్లడి



జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్22 ఏలూరు, ఏప్రిల్, 22 : పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వినియోగించుకోలేనివారు "హెూం ఓటింగ్ " సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ తెలిపారు. పోలింగ్ కేంద్రం వద్దకు వచ్చి ఓటు హక్కు వినియోగించుకోలేని విభిన్న ప్రతిభావంతులు, నడవలేని పరిస్థితిలో ఉన్నవారు, 85 సంవత్సరాల వయస్సు దాటిన వృద్దులు వారి కోసం "హెూం ఓటింగ్ "ద్వారా ఇంటి వద్ద నుండి ఓటు హక్కు వినియోగించుకునే అవకాశాన్ని ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. దీని కోసం అర్హులైన అభ్యర్థులకు ఇంటింటికి వెళ్లి ఈ నెల 15 నుంచి 23 వ తేది వరకు బి ఎల్ ఓ లు సంబందిత ఫారం-12 (డి) దరఖాస్తులను అందచేయడం జరిగిందన్నారు. అదే విధంగా వాటిని ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు సంబందిత సెక్టరల్ ఆఫీసర్లు ఆయా ఇళ్లకు వెళ్లి వాటిని స్వయముగా పరిశీలించడం జరుగుతుందన్నారు. పూర్తిచేసిన దరఖాస్తులను ఈనెల 23 వతేదీలోగా తిరిగి వారికి అందించాలన్నారు. దరఖాస్తులను అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు పరిశీలించి, అర్హతను పరిశీలించి అర్హత కలిగిన వారికి మే, 2వ తేదీ నుండి 5వ తేదీ లోగా ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటలవరకు ఇంటి వద్ద ఓటు వేయు అవకాశం కల్పించబడుతున్నారు. సదరు "హెూం ఓటింగ్ " ప్రక్రియ ఎన్నికల ప్రిసైడింగ్ మరియు ఇతర ఎన్నికల అధికారులు, మైక్రో అబ్జర్వర్లు, బీఎల్ ఓ లు, సెక్టార్ అధికారులు మరియు పార్టీల ఏజెంట్ల సమక్షంలో వీడియోగ్రఫీ ద్వారా ఓటింగ్ జరుగుతుందన్నారు.

# ఇచ్చిన మాట తప్పితే...? ఓటు వేయొద్దని చెప్పిన దమ్మున్నోడు జగన్

### మాది వైయస్సార్ కుటుంబం మాట తప్పితే ఓటు వెయ్యొద్దు..? అక్క.. చెల్లి.. అన్నా.. తమ్ముడు.. అవ్వ.. తాత.. చేతులెత్తి మీ బిడ్డగా చెబుతున్నా

### మీరు నన్ను వైయస్ రాజశేఖర్ రెడ్డి బిడ్డగా ఆశీర్వదించండి... నాకు ఓటు వేయద్దు



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్ మద్య నిషేధం – తప్పాడు – ఓటు వేయొద్దు.. 200 యూనిట్ల వరకు గృహాలకు ఉచిత విద్యుత్ – తప్పాడు – ఓటు వేయొద్దు..... ప్రత్యేక హెూదా తో ఉద్యోగాల విప్లవం – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు.2021 లోపు రాయలసీమ ఉక్కు ఫ్యాక్టరీ –మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు.2021 డిసెంబర్ లోపు పోలవరం – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు.ప్రతి జనవరి లో జాబ్ క్యాలండర్ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..2,30,000 ఉద్యోగాల భర్తీ ( సచివాలయ ఉద్యోగాలు కాకుండా ) – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..23 వేల పోస్టుల తో మెగా డియేస్సీ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..చిన్న, సన్న కారు రైతులకు ఉచితంగా బోర్లు – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...కరెంటు చార్జీలు తగ్గిస్తా – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...బస్సు చార్జీలు తగ్గిస్తా – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..పెట్రోల్, డిజిల్ ధరలు పక్క రాష్ట్రాలతో పోలిస్తే తక్కువ ఉండేలా చూస్తాను – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు....కులానికొక కార్పొరేషన్ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...మైనారిటీ లకు 5 లక్షల ఉచిత ఋణం – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...30 లక్షల ఇండ్లు కట్టి తాళాల గుత్తి లబ్ధిదారుల చేతుల్లో పెడతాను – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..టీడ్కో ఇండ్లు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి లబ్ధిదారుల చేతుల్లో పెడతాను – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు.. వాటిని బ్యాంకుల్లో కుదవ పెట్టుకోవడం...నియోజకవర్గం లో ఒక అనాథ ఆశ్రమం – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...నియోజకవర్గం లో ఒక కోల్డ్ స్టోరేజ్ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు....నియోజకవర్గంలో ఒక గోడౌన్ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...3 వేల కోట్ల తో ధరల స్థిరకరణ నిధి – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...4 వేల కోట్లతో విపత్తు స్థిరికరణ నిధి – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు...2021 లోపు రైల్వే జోన్ – మాట తప్పాడు – ఓటు వెయ్యొద్దు..ఇలా చెప్పుకుంటూ పోతే%ా.చెత్త పన్ను విధింపు..ఇంటి పన్ను పెంపు..రిజిస్ట్రేషన్ చార్జీలు పెంపు...ఆస్థి పన్ను పెంపు.ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కట్,పీజీ విద్యార్థులకు ఫీ రియాంబర్స్ మెంట్ కట్..అన్నా క్యాంటిన్ రద్దు ..ప్రజా వేదిక కూల్చివేత..నూలు సబ్సిడీ కట్..కరెంటు మగ్గం కు కరెంటు సబ్సిడీ కట్..దోబి ఘాట్ కు కరెంటు సబ్సిడీ కట్...మాత్సకారులకు డిజిల్ సబ్సిడీ కట్..మాత్సకారులకు వల కొనుగోలు పై సబ్సిడీ కట్..కుమ్మరులకు మట్టి హక్కులు కట్...వడ్డెరలకు రాతి పై హక్కులు కట్...రజకులకు చెరువుల హక్కులు కట్...గొల్ల, యాదవులకు గడ్డి పై హక్కులు కట్...గిరిజనుల కు కలప పై హక్కులు కట్...రైతుల గోల్డ్ లోన్స్ పై వడ్డీ రాయితీ కట్..సబ్సిడీ తో కూడిన స్వయం.. ఉపాధి లోన్స్ కట్..విద్యోన్నతి కట్..నిరుద్యోగ భృతి కట్...సంక్రాతి కానుక కట్...రంజాన్ తోఫా కట్..క్రిస్మస్ కానుక కట్..డ్రిప్ ఇరిగేషన్ పై సబ్సిడీ కట్,1000 , మూడు చక్రాల వాహనం, కరెంటు బిల్లు పేరిట సంక్షేమ పథకాలు కట్.2018/2019 నె వేల మంది జనాల మధ్య చెప్పిన మాట నేను చెప్పిన హామీలు నెరవేర్చకపోతే ఏ ఒక్కటి చేయకపోయినా నెక్ట్ 2024లో నాకు ఓటు వేయద్దు అని అప్పుడే చెప్పాడు అదేవిధంగా ఇచ్చిన మాట తప్పితే ఒట్టు నాకు ఓటు ఎయదని చెప్పిన దమ్మున్నోడే జగన్... అని పాట కూడా జగన్మోహన్ రెడ్డి ఆంధ్ర రాష్ట్రంలో చక్కెరలు తిరుగుతూ ఉంది.. కనుక హామీలు నెరవేర్చి ఉంటే ఆశీర్వదించండి లేని ఎడల నాకు ఓటు వేయొద్దు అని చెప్పిన దమ్మున్న వాడు, వైయస్ జగన్మోహన్ రెడ్డి..మేలుకో ఓటరా... ఇక ఓటేవెసుకో సోదర.

# న్యాయస్థానము నందు ఎక్కువ కేసులు ముద్దాయిలకు శిక్ష పడేలా చూడాలి. జిల్లా ఎస్పీ మేరీ ప్రశాంతి వెల్లడి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 22ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి డి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఏలూరు జిల్లాలో కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసుల పట్ల ప్రత్యేకమైన పర్యవేక్షణ చేస్తూ స్పీడ్ ట్రయిల్ విధానాన్ని అవలంబించుట వలన ఎక్కువ కేసులలో ముద్దాయిలకు శిక్షలు గౌరవ న్యాయస్థానం వారు విధించుచున్నారుతడికలపూడి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 162/2015 u/s 376 %R/w 511 ఐపిసి 323 ఐపిసి గా తడికలపూడి కేసులు ఈరోజు అనగా 22.4. 2024 వ తేదీ నాడు ఐదవ అడిషనల్ డిస్టిక్ట్ సెషన్స్ మరియు స్పెషల్ కోర్ట్ ఫర్ ట్రయిల్ ఉమెన్స్ కోర్టు శ్రీమతి రాజేశ్వరి గారు పై కేసులో ముద్దాయి పై నేరం రుజువైన నేపథ్యంలో ముద్దాయి నిజారపు సత్యనారాయణ ఏ సత్తయ్య తండ్రి సిద్దయ్య 23 సంవత్సరాలు రజిక కూలి వేరిశెట్టిగూడెం కామవరపుకోట మండలం అను వానికి 376 511 ఐపిసి కి 05 సంవత్సరాలు కరగార వాసము వేయి రూపాయల, 323 ఐపిసి నాకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు 500 రూపాయలు జరిమానా జరిమానా, చెల్లించని ఎడల ఆరు నెలలు జైలు శిక్షను ముద్దాయికి విధించినారు.కేసు యొక్క వివరాలుది 17-12-2015 వ తేది సాయంత్రం 4-00 గంటలకు రిజర్వ్ ఫారెస్ట్ ప్రాంతం, వీరిశెట్టిగూడెం శివార్లలో పిర్యాదు సొంగ గంగా రత్నం %ఛ/శీ శ్రీఖ్వ% కొండయ్య, 35 సంవత్సరాలు, ఎస్సీ మాదిగ, కూలీ,వీరంపాలెం ప్రస్తుతం వీరిశెట్టిగూడెం వద్ద, కె.కోటా (ఎం) ఆమె వితంతువు మరియు ఆమె జీవనోపాధి కోసం మేకలను మేపుతున్నట్లు ,ది 17-12-2015 ఉదయం 10-00 గంటలకు, ఆమె తన మేకలను నర్సరీ సమీపంలోని వీరిశెట్టిగూడెం అడవికి తీసుకువెళ్ళి, ఆమె యొక్క మేకలను మేపుతుండగా, సాయంత్రం 4-00 గంటల సమయంలో అడవి పుంత మార్గంలో ఒంటరిగా ఉన్న ఆమె వెనుక నుంచి వచ్చిన నిందితుడు నిజరపు సత్తియ్య తండ్రి సిద్దయ్య, 23 సంవత్సరాలు, రజక, కూలీ, వీరిశెట్టిగూడెం (వి). ఫిర్యాది యొక్క మెడలో ఉన్న టవల్ని పట్టుకుని, దానిని ఆమె నోటిలోకి కుక్కి బలవంతంగా ఆమెను నేలపై విసిరి కొంత వరకు లాగి, ఆమెపై పడి, ఆమె ఆమెపై అత్యాచారానికి ప్రయత్నించాడు. ఆమె తన యొక్క బలము అంత ఉపయోగించి ఆమె నోటిలోని టవల్ను దూరంగా నెట్టి వేసి, పెద్దగా కేకలు వేయగా ఆమె యొక్క తండ్రి బరటాల నాగేశ్వరరావు సమీపానికి వచ్చిసరికి అతడిని చూడగానే నిందితుడు అక్కడి నుంచి పారిపోయినట్లుగా రిపోర్ట్ చేయగా తడికలపూడి పోలీస్ స్టేషన్ క్రైమ్ నెంబర్ 162/2015 %బ/ం% త్రీ 376 %=/ఛ% 511 ఐపిసి 323 ఐపిసి గా తడికలపూడి పోలీస్స్టేషన్లో కేసును అప్పటి తడికలపూడి ఎస్సై విష్ణువర్ధన్ రెడ్డి కేసును నమోదు చేసి దర్యాప్తును ప్రారంభించి సదరు కేసులో ముద్దాయిని అరెస్టు చేసి కోర్టులో ప్రవేశపెట్టి ఛార్జ్ షీట్ ను కోర్టులో ఫైల్ చేసినారు.ఈ కేసులో కోర్టు వారి ఎదుట వాదనలను వినిపించిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ డి .వి.ఆంజనేయులు ముద్దాయికి శిక్ష పడుటకు సహకరించినారు.పై కేసులో సాక్షులను ఇప్పటి ఎస్ఐ ఎం జై బాబు హెడ్ కానిస్టేబుల్ కే కొండలరావు కోర్టు లైసెన్ ఆఫీసర్ ఏఎస్ఐ లు సిసిలీ గారు రుక్మమంధన రావు గారు సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి ముద్దాయిలకు శిక్ష విధించుటలో అధిక ప్రాధాన్యతను ఇచ్చిన నేపథ్యంలో జిల్లా ఎస్పీ అధికారులను అభినందించారు



## ఉంగుటూరు అసెంబ్లీ నియోజవర్గం ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పాతపాటి హరికుమార్ రాజు నామినేషన్

జన సముద్రుని న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 22 ఉంగుటూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పాతపాటి హరి కుమారరాజు సోమవారం ఉంగుటూరు తహసీల్దార్ కార్యాలయంలో ఉంగుటూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి మరియు ఏలూరు ఆర్డీఓ ఎన్ .ఎస్. కె. ఖాజావలి కి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేశారు.



## మంగంపేట కాప్పాల్లి.. "తల్లం లక్ష్మమ్మ" పార్థువదేహానికి పూలమాలవేసి నివాళులర్పించిన "ముక్కసాయి వికాస్ రెడ్డి"



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్ రైల్వే కోడూరు నియోజకవర్గంలో ఓబులవారిపల్లి మండలం ,మంగంపేట పంచాయతీ కాప్పాల్లి గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త పెట్రోపాత్ మినరల్స్ ఓనర్ తల్లం చంద్రమోహన్ రెడ్డి... తళ్లెం విష్ణువర్ధన్ రెడ్డి గార్ల తల్లి.. తల్లం లక్ష్మమ్మ పార్థి వదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం యువ నాయకులు ముక్కా సాయి వికాస్ రెడ్డి .. .. ఈ కార్యక్రమంలో లో శ్రీనివాస్ రెడ్డి ,బత్తిన వేణుగోపాల్ రెడ్డి ,సలవ రమనరాజు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు..



## ఏలూరు జిల్లా దెందులూరు నియోజకవర్గం బీఎస్పీ ఎంఎల్ఏ అభ్యర్థి గా నామినేషన్ దాఖలు చేసిన నేతల రమేష్ బాబు

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 22 ఈరోజు ది 22-04-2024 ఉదయం 11 గంటలకు ఏలూరు పాత బస్టాండ్ వద్ద గల బాబాసాహెబ్ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరందెందులూరు మండలం తాహాశిల్దార్ కార్యాలయంలో ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఏలూరు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి లావణ్య కి నామినేషన్ పత్రాలు అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో బీఎస్పీ ఏలూరు ఎంపీ అభ్యర్థి ప్రొఫెసర్ ఎన్ఏడి పాల్, ఏలూరు అసెంబ్లీ అభ్యర్థి అందుగల రతన్ కాంత్, నేతల నిర్మలా దేవి, బీఎస్పీ దెందులూరు నియోజకవర్గ అధ్యక్షుడు కర్రే అంబేడ్కర్, మేడిశెట్టి గిరిబాబు, భూపతి అప్పారావు, బీ లక్ష్మీ పతి, ఎల్ఐసి శేఖర్, ఎన్ కో రమేష్, జయకర్ తదితరులు పాల్గొన్నారు

## సాఫ్ట్వేర్ ఉద్యోగి " కోటపాటి పృద్వి 24సం,,ఈతకు వెళ్లి యువకుడు మృతి

### సి కమ్మపల్లి దళితవాడలో విషాదం



అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోఓబులవారిపల్లి మండలం చిన్నవరంపాడు పంచాయితీకి చెందిన కోటపాటి సుబ్రహ్మణ్యం కుమారుడు కోటపాటి పృద్వి 24 సం,, ఈతకు వెళ్లి మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. వివరాల్లోకి వెళితే మృతుడు బెంగళూరులో సాఫ్ట్వేర్ ఉద్యోగం చేస్తున్నాడు గ్రామంలో ఉన్న కొంతమంది యువకులు కలిసి నాగవరం వద్ద ఉన్న గుండాలేటిలో ఈత కొట్టేందుకు వెళ్లడం జరిగినది లోతు తక్కువగా ఉందని ఈత రాక పోయిన.. సిమ్మింగ్ చేయాలని ఆరాటంతో ఆ నీళ్లలో దిగడం వల్ల ఈత రాక మృతి చెందాడని వారి బంధువులు చెప్పుకొచ్చారు... కొడుకు ఉద్యోగం చేస్తూ తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషిస్తున్న టైం లో ఇలాంటి దుర్ఘటన జరగడం బాధాకరమంటూ బంధువులు గ్రామస్తులు బాధపడుతూ చెప్పుకొచ్చారు చేతి కందిన కొడుకు మృతి చెందడం పట్ల తల్లిదండ్రులు , గ్రామస్తులు ఏడుస్తూ, బాధపడుతూ, శోకసముద్రంలో మునిగిపోయారు, ఈ ఘటన చూసిన ప్రతి ఒక్కరు కంటతడి పెట్టుకుని బోరును విలపిస్తున్నారు ఇలాంటి సంఘటన ఏ కుటుంబంలో కూడా జరగకూడదని చేతికి అందిన కుమారుడు మృతి చెందడంతో ఆ తల్లిదండ్రులు ఆవేదన బాధను చూసి విలపిస్తూ ఆవేదన వ్యక్తం చేస్తూ... విచారిస్తూ ఆయన మృతికి పలువురు రాజకీయ నాయకులు గ్రామస్తులు ఆత్మ శాంతి కలగాలని ఆ కుటుంబ సభ్యులకు సంతాపం వ్యక్తం చేశారు....



## ఎనిమిది వేల రూపాయల ధర పలికిన తాటియాకులగూడెం రామాలయం లడ్డు పాట

జన సముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకుల గూడెం శ్రీరామనవమి సందర్భంగాశ్రీ కోదండరామాలయం దగ్గర ఐదు రోజులు ఎంతో విశిష్ట పూజలు చేసినటువంటి లడ్డు ప్రసాదము అన్నసంతర్పణ కార్యక్రమం రోజు పాట పెట్టడం జరగగా ఈ పాట కార్యక్రమంలో మామిళ్ళ బలరాం శ్రావణ సంధ్య దంపతులు అక్షరాల 8,000 కి లడ్డు పాట పాడుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో శ్రీ కోదండ రామాలయం ఆలయ అర్చకులు రామాలయం కమిటీ సభ్యులు గ్రామస్తులు రామ నామ స్వరములతో లడ్డు అప్ప చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో మామిళ్ళ బలరా మాట్లాడుతూ ఈ లడ్డు పాట పాడుకోవడం ఎంతో ఆనందకరంగా ఉందని ఎంతో పుణ్యం ఉంటే ఇలాంటి అవకాశం దొరకదని చెప్పడం జరిగింది




## ఓటరు మహాశయులారా.ఆలోచించండి. ఓటు వేయండి.. డిపిఓ విశ్వనాథ్ శ్రీనివాస్ వెల్లడి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 22అపవాదు నిజం కాదని నిరూపిద్దాం. ప్రతి ఐదు సంవత్సరాలకు జరిగే ఎన్నికలలో చదువుకున్నవారు, మధ్యతరగతి వారు, ఎగువ మధ్యతరగతి కుటుంబం వారు ఓటు వేయరని, ఆ రోజు సెలవు దినం ఆనందంగా కుటుంబాలతో గడిపో, లేదా విహార యాత్రలకొ వెళతారని అందుకే పోలింగ్ శాతం తక్కువని ఒక చర్చ దేశవ్యాప్తంగా జరుగుతుంది. అందుకే రాజకీయ పార్టీలు వారి పథకాలు, లేదా ప్రలోభాలు పేదల కోసం మాత్రమే ఉంటాయి. వారు మత్తులో ఉండి లేదా కొంత ప్రలోభాలకు ఆశపడి తప్పు నిర్ణయం తీసుకుంటే అందులో ఎక్కువ నష్టపోయేది మధ్య తరగతి ప్రజలు. ఎన్నికలలో ఓటు హక్కు వినియోగించక పోవడం అనేది చాలా దురదృష్టకరమైన విషయం. దయచేసి ఓటు ఉన్న ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా ఓటు వేయాలి. మీ నియోజకవర్గం , రాష్ట్రం దేశం అభివృద్ధి చేస్తారు అనే వారికి విచక్షణతో ఓటు వేయమని అభ్యర్థన. ఓటింగ్ శాతం పెంచాలి..ఏథికల్ ఓటింగ్ జరగాలి భవదీయులుజి తూతిక శ్రీనివాస విశ్వనాథ్ జిల్లా పంచాయతీ అధికారి,స్వీప్ నోడల్ ఆఫీసర్, ఏలూరు జిల్లా, 21.04.2024

## కొద్దిసేపటి క్రితం SSC బోర్డ్ వారిచే విడుదల చేసిన పది' ఫలితాల్లో స్టేట్ 1st ర్యాంక్ సాధించిన ఏలూరు విద్యార్థిని



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ ఏప్రిల్ 222024 ఏడాది పదో తరగతి ఫలితాల్లో మొత్తం 600 మార్కులకు గానూ 599 మార్కులు సాధించి ఏలూరు జిల్లాకు చెందిన ఆకుల వెంటక నాగ సాయి మనస్వి రాష్ట్రంలోనే టాప్ ర్యాంకర్గా నిలిచింది. ఒక్క సెకండ్ ల్యాంగ్వేజ్ (హిందీ) మినహా మిగతా అన్ని సబ్జెక్టుల్లో నూటికి నూరు మార్కులు సాధించింది. హిందీ సబ్జెక్ట్లో వందకు 99 మార్కులు వచ్చాయి. ఈ మేరకు మనస్వి ఈ ఏడాది (2024) పదో తరగతి ఫలితాల్లో స్టేట్ ఫస్ట్ ర్యాంక్ సాధించినట్లు ఎస్సెస్సీ బోర్డు ప్రకటించింది.బాలురు 84.02 శాతం, బాలికలు 89.17 శాతం ఉత్తీర్ణత పొందారు. బాలురు కంటే బాలికలు 4.98 శాతం అధికంగా పాస్ పర్సెంటైల్ సాధించారు.



## అనంతుల రాం రెడ్డి కి మాతృ వియోగం

### పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:22పీఏపల్లిమండల కేంద్రాన్ని చెందిన అనంతుల రాంరెడ్డి తల్లి ఆనంతుల వెంకట నర్సమ్మ గారు మృతి చెందిన విషయం తెలుసుకునీ భౌతిక కాయాన్ని పూల మాలవేసి నివాళులు అర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన. దేవరకొండ ఎమ్మెల్యే శ్రీ బాలు నాయక్ నేనావత్ ఈ కార్యక్రమంలో పీఏ పల్లి మండల అధ్యక్షులు ఎల్లయ్య, కొండమల్లేపల్లి మండల అధ్యక్షులు వేమన్ రెడ్డి,కుక్కల గోవర్దన్ రెడ్డి, సతీష్ రెడ్డి,మాజీ ఎంపీపీ పాలే వెంకన్న నాయక్,ముక్కామల వెంకటయ్య, మాజీ ఎంపీపీ తేరా సత్యం రెడ్డి,మాజీ సర్పంచులు పళ్ళ సత్యనారాయణ,శ్రీనివాస్ రెడ్డి,ఆంజనేయులు,పాండు నాయక్,సత్తయ్య,అక్బర్, పార్టీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## పంచాక్షరీ మృతి బాధాకరం

### -నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

జన సముద్రం దేవరకొండ ప్రతినిధి ఏప్రిల్:22 దేవరకొండ పట్టణానికి చెందిన పంచాక్షరీ మృతి బాధాకరం అని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.సోమవారం దేవరకొండ పట్టణంలో పంచాక్షరీ మృత దేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ పరామర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... పంచాక్షరీ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.ఆయన వెంట వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్,నాగవరం ప్రభాకర్ రావు,గాజుల రాజేష్,శ్రీను,తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపీటీసీ భీమ్లా నాయక్

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:

జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం నెమరగోముల గ్రామ ఎంపీటీసీ ధీరావత్ బిమ్లా నాయక్ బిఆర్ఎస్ పార్టీని వీడి భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,మండల నాయకులు పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాస్ రెడ్డి,మరియు మాజీ ఎంపీటీసీ పాలకూర జంగయ్య గౌడ్,మాజీ వార్డ్ సభ్యులు కొరిమిల్ల కృష్ణా రెడ్డి,పిఎసిఎస్ డైరెక్టర్ చంద్రమని పాల్గొనడం జరిగింది.

## ప్రజలనీ మోసగించి గద్దెనెక్కిన కాంగ్రెస్..

## బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ చల్లూరి రాజు



జన సముద్రం న్యూస్ సైదా పూర్ ఏప్రిల్ 22: గత శాసనసభ సాధారణ ఎన్నికల్లో భాగంగా ఇచ్చిన హామీలును తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే అమలు చేస్తా మని చెప్పి ప్రజల మోసగించి అధికారం ఛేజికిచ్చుకున్నాదని బి ఆర్ ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వినర్ చల్లూరి రాజు ఆరోపించారు. సోమావారం నాడు గోడిశాల కేంద్రంలో మాట్లాడుతూ కరీంనగర్ బి ఆర్ ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి బోయినిపల్లి వినోద్ కుమార్ గారి గెలుపు కాయం రైతులకు ఇచ్చే సిజన్లో ధాన్యం క్వింటలకు 500 బోనస్ చెల్లిస్తామని ప్రకటించడం రైతులను మోసాగించడం ఇచ్చిన హామీ లు రైతులకు 500రూపాయల బోనస్ ఇచ్చిన హామీప్రకారం తక్షణమే చెల్లించాలని డిమాండు చేయడం జరుగుతుంది అదే విదంగా రైతులకు 2లక్షల రుణమాఫీ చేయాలనీ గత అసెంబ్లీ ఎన్నికల లో ప్రవేశపెట్టిన కాంగ్రెస్ మేనిఫెస్టో సూచించిన గ్యారంటీలు హామీలు అమలు చేసి ఓట్లు అడగాలి ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## వివాహ శుభకార్యంలో పాల్గొన్న ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి

దామరచర్ల మండలం.ఏప్రిల్ 22.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల పరిధిలోని వీర్లపాలెం గ్రామం దుబ్బతండా వాస్తవ్యులు బాలు నాయక్ వారి కుమార్తె వివాహ వేడుకకు మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు,వారి వెంట మాజీ సర్పంచ్ చల్ల అంజిరెడ్డి,మాజీ ఉపసర్పంచ్ నాగు నాయక్,చల్ల రామిరెడ్డి,మల్ రెడ్డి కోటిరెడ్డి,నేనావత్ నాగు నాయక్,ధనావత్ నాగు నాయక్,బూసిరెడ్డి జానకిరెడ్డి,దామరచర్ల మండల ప్రధాన కార్యదర్శి అల్లం నాగరాజు యాదవ్,కొండ లక్ష్మణ్ గౌడ్, మండల యూత్ కాంగ్రెస్ నాయకులు మామిడి మల్లయ్య యాదవ్,గడ్డం నాగరాజు యాదవ్,నన్నేబోయిన మధు,కొమ్ము మహేష్ మరియు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రభుత్వం ఏకలవ్య మోడల్ సంక్షేమ స్కూల్స్ లో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్షలు పి ఓ ఐ టి డి ఏ



జన సముద్రం ఏప్రిల్ 22 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా. 20 24బి25 విద్యా సంవత్సరమునకు గాను తెలంగాణ ప్రభుత్వ ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతిక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఖమ్మం మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలలో తెలంగాణ రాష్ట్ర ఏకలవ్య మోడల్ సంక్షేమ విద్యాలయాలలో 6వ తరగతిలో ప్రవేశానికి ప్రవేశ పరీక్ష తేది.28-04-2024 ఉదయం 10.30 గంటల నుండి మద్యాహ్నం 12.30 వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుననీ, కావున అట్టి ప్రవేశ పరీక్షకు ధరఖాస్తులు చేసుకున్న అభ్యర్థులు https://tsemrs.telangana.gov.in వెబ్ సైట్ ద్వారా తమ హల్ టికెట్ లను పొందగలరనీ ఆయన అన్నారు. పరీక్షలు జరుగు పరీక్ష కేంద్రాల పేర్లు మరియు ప్రిన్సిపాల్ ల యొక్క ఫోన్ నెంబర్లు ఇవ్వడం జరిగిందని, ఏమైనా సమాచారం ఉంటే అభ్యర్థులు తెలుసుకోవాలని ఆయన అన్నారు. 1. భద్రాద్రి కొత్తగూడెం(03, పాల్వంచ 8317556834 చర్ల 970149590 భద్రాచలం 8309718381 2. ఖమ్మం (01) సింగరేణి 9440801575 కావున విద్యార్థులు సకాలంలో పరీక్ష కేంద్రాలకు హాజరు కాగలరని, ప్రాంతీయ సమన్వయ అధికారి ఖమ్మం రీజియన్, తుమికి వెంకటేశ్వర రాజు తెలిపారు.





## వడ్లు కొనలేదు కానీ రెండు లక్షల రుణమాఫీ చేస్తారా

ఎల్కతుర్తి ఏప్రిల్ 22 జన సముద్రం న్యూస్ ఎల్కతుర్తి మండల కేంద్రంలో వడ్ల కొనుగోలు కేంద్రాలను పరిశీలించినబిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు,బండి సంజయ్ .15 రోజులుగా వడ్ల రాసులు పోసినా ఎవరు కొనడం లేదని, ఇటీవల కురిసిన అకాల వర్షానికి తడిసి ముద్దెయ్యాయని,కొనుగోలు కేంద్రాల్లో కనీస సౌకర్యాలు లేవని రైతులు వాపోయారు బండి సంజయ్ మాట్లాడుతూ డిసెంబర్ 9వ తారీకు 2 లక్షల రుణమాఫీ చేస్తామని మోసం చేసిన కాంగ్రెస్ ఇప్పుడు దేవుళ్ళ మీద ఒట్టు వేసి మరోసారి మోసం చేస్తున్నారని తెలిపారు రైతులను వాళ్ల ఇబ్బందులు అడిగి తెలుసుకున్నారు కొనుగోలు విషయంలో తేమశాతం తరుగు పేరుతో ఇబ్బంది పెడుతున్నారు రైతుకు వెన్నంట ఉంటామని రైతు వెన్నపూస విరగగొడుతున్నారు కొనుగోలు కేంద్రాలలో సరైన సమయానికి కొనకపోతే దళారులను ఆశ్రయించితే 1600 లకే క్వింటాలు వడ్లు అడుగుతున్నారని రైతులు తెలిపారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, బిజెపి హుస్నాబాద్ నియోజకవర్గ ఇంచార్జి బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి , వరంగర్ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ,ప్రభారీ గుజ్జ సత్యనారాయణ ,మండల నాయకులు,మోర్చ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## బిఆర్ఎస్ పార్టీని వీడి ఎమ్మెల్యే కుంభం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎంపిటిసి,మాజీ సర్పంచ్



యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి జన సముద్రం న్యూస్ బీబీనగర్ మండలం జమీలాపేట్ గ్రామ ఎంపీటీసీ ఎరుకల విజయలక్ష్మి పాండురంగం గౌడ్,మాజీ సర్పంచ్ కొమ్మిడి ప్రేమలత సుభాష్ రెడ్డి తమ అనుచరులతో బీఆర్ఎస్ పార్టీని వీడి 40 మందితో భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది.వారికి ఎమ్మెల్యే పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.చేరిన వారిలో మాజీ ఉపసర్పంచ్ తిప్పరబోయిన శ్రీకాంత్ యాదవ్,మాజీ సర్పంచ్ పంపరి కిష్టయ్య,మాజీ ఉపసర్పంచ్లు పోలగాని నాగరాజు,చినాల సుదర్శన్ యాదవ్,నాయకులు చినాల నరసింహ యాదవ్,తిప్పరబోయిన మల్లేష్ యాదవ్,కొరిమిల్ల చంద్రారెడ్డి,నడింపల్లి శివరామరాజు,గోపాల రాజు,జెట్టోజి బాల చారి, భూపాల్ చారి,ఎర్రబోయిన నరసింహ యాదవ్,నడిమింటి రాజు,శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్,పిఎసిఎస్ చైర్మన్ మెట్టు శ్రీనివాసరెడ్డి,మాజీ ఎంపిటిసిలు మన్నే బాలరాజు,పంజాల వెంకటేష్ గౌడ్,జియాపల్లి మాజీ సర్పంచ్ మన్నే రాజేశ్వర్,నాయకులు కొలిచెలిమ శ్యామ్,జమీలాపేట్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లికార్జున్ రెడ్డి,బండారు మహేందర్,సయ్యద్ హర్షద్,మడిపడిగే ఆంజనేయులు పాల్గొన్నారు.

## అక్రమంగా పెంచిన నిజాం చెరువు మత్తడి పరిశీలిస్తున్న అధికారులు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 ఇరిగేషన్. డి ఈ ఈ కిశోర్ కుమార్ పై గతం లో "చీఫ్ ఇంజనీర్" కి వరంగల్ లో నేనుఇచ్చిన ఫిర్యాదు మేరకు ఆయన పై నియమించిన విచారణ అధికారి పాలకుర్తి ఈ ఈ .రమేష్ బాబు మహబూబాబాద్ ఇరిగేషన్ కార్యాలయానికి విచారణ కొరకు రావడం జరిగింది.నా నుండి వివరాలుఅడిగితెలుసుకున్నారు.కిశోర్ కుమార్ ను కూడా ప్రశ్నించారు.ఆ తర్వాత మా" 669సర్వేనంబర్ లో అక్రమంగా మట్టి తవ్వి, ప్రైవేటు వ్యక్తులకు అమ్ముకున్న నెక్లెస్ రోడ్" ను పరిశీలించారు.అనంతరం "అక్రమంగా పెంచిననిజాం చెరువు మత్తడి"ని పరిశీలించి, వివరాలు అడిగి తెలుసుకున్నారు.మరోసారి విచారణ నిమిత్తం వచ్చి,పూర్తి స్థాయిలో విచారణ జరిపి, పై అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలియజేశారు. తమ పట్టాభూమిలో ప్రైవేటు వ్యక్తులతో మట్టిని డి ఈ ఈ.కిశోర్ కుమార్ తొలగించిన స్థలం విచారణ అధికారి కి చూపిస్తున్న ద్రుశ్యం. విచారణ అధికారి తో బాటు పాలకుర్తి డి ఈ ఈ, ఏ ఈ ఈ కూడా విచారణ నిమిత్తం రావడం జరిగింది.అహ్మద్ ఖాన్. రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ.తెలంగాణ ముస్లిం సంఘాల జే ఏ సి



## నిరుపేదల కుటుంబాలకు అన్నా భరోసా

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్



ఎల్కతుర్తి ఏప్రిల్ 22 జన సముద్రం న్యూస్హనుమకొండ జిల్లా హుస్నాబాద్ నియోజకవర్గ ఎల్కతుర్తి మండలంలో మరణించినటువంటి అంబాల మధు నానమ్మ అంబాల వీరమ్మ పార్థివ దేహానికి పూలమాలవేసి ప్రగాఢ సానుభూతి తెలిపి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తంగళ్ళపల్లి రమేష్. ఈ సందర్భంగా తంగళ్ళపల్లి రమేష్ మాట్లాడుతూ ఎల్కతుర్తి మండలం లోని నిరుపేదల కుటుంబాలకు ఎల్లవేళలా ఎటువంటి కష్టం వచ్చినా అందుబాటులో ఉంటానని నిరంతరం ప్రజాసేవలో నిత్యం అందుబాటులో ఉంటానని నన్ను చరవాణిలో సంప్రదించవచ్చునితంగళ్ళపల్లి రమేష్ అన్నా భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్కతుర్తి మండల కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా అధ్యక్షులు చిలుముల వినోద్ కాంగ్రెస్ పార్టీ మండల మాజీ యూత్ అధ్యక్షులు అంబాల స్వామి ఎల్కతుర్తి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు శీలం అనిల్ కుమార్ అంబాల జగన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాక రమేష్అంబాల రాజమౌళి మూడో వార్డు సభ్యులు అంబాల రాజు గౌడిశాలప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతున్న దొంగను అరెస్ట్ చేసిన మల్కాజిగిరి పోలీసులు



మల్కాజిగిరి జనసముద్రం న్యూస్ ఏప్రిల్ 22:మల్కాజిగిరి గీతా నగర్ కి చెందిన 21 సంవత్సరాల పత్రా చైతన్య అనే వ్యక్తి సఫిల్ గూడ లో హౌసెకీపింగ్ పని చేస్తూ దొంగతనాలకు అలవాటు పడి గతంలో శామీర్పేట్, మల్కాజ్గిరి ఏరియాలలో దొంగతనలు చేసి జైల్ కు వెళ్ళి వచ్చాడు. ఈనెల ఏప్రిల్ 19న రాత్రి సమయములో పత్రా చైతన్య అనే వ్యక్తి గీతనగర్ బాంబె డైంగ్ అపార్ట్మెంట్ సెల్లార్ రూమ్ లో బంగారు అబరణాలు దొంగతనం చేసి తప్పించుకొని తిరుగుతుండగా, సోమవారం ఏప్రిల్ 22న మల్కాజిగిరి పోలీసులు మీర్జాలగుడ చౌరస్తాలో పెట్రోలింగ్ చేస్తూ పత్రా చైతన్య నిందితుడిని పట్టుకొని అతని వద్ద నుండి అక్షరాల ఒక లక్ష యాభై వేల 1,50,000/- విలువగల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకొని నిందితున్ని రిమాండ్ కు తరలించామని మల్కాజిగిరి మీడియాకు తెలిపారు.ఇట్టి కేసును ఛేదించిన ఇన్స్పెక్టర్ మల్కాజిగిరి సత్యనారాయణ, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం, క్రైమ్ టీంను మల్కాజిగిరి ఏసిపి చక్రపాణి, డీసీపీ అభినందించారు.

## మరమ్మతు పనులు ఆలస్యం..

## ఎండుతున్న పంటలు కాపడాలంటున్నరైతులు



చొప్పదండి(జనసముద్రం న్యూస్):చొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలోనీ చెనగకుంట వైపు గల వ్యవసాయ విద్యుత్ పోల్ విరిగి గత 5రోజుల నుండి సిబ్బంది సరపరా నిలిపివేయడంతో పంటలు ఎండు తున్నాయి పశు వులకు తాగునీటిని అందించేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. విద్యుత్ సమస్యను పరిష్కరించి పంటలు కాపాడాలని రైతులు ఉన్నదికారులను కోరుతూ విజ్ఞప్తి చేస్తున్నారు.



## రిసెప్షన్ వేడుకలో పాల్గొన్న నల్లమోతు సిద్ధార్థ

దామరచర్ల మండలం.ఏప్రిల్ 22.(జనసముద్రం న్యూస్):దామరచర్ల మండల కేంద్రంలో గల బాలాజీ ఫంక్షన్ హాల్లో మండల పరిధిలోని గణేష్ పహాడ్ మాజీ సర్పంచ్ రమావత్ సైదానాయక్ వారి కుమారుడి వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి యువ నాయకులు ఎన్.బి.ఆర్ ఫౌండేషన్ చైర్మన్ నల్లమోతు సిద్ధార్థ పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట దామరచర్ల జడ్పీటిసి ఆంగోతు లలితా హాతిరం,ఎంపిటిసి సోము సైదిరెడ్డి,ఎంపిటిసి బాల సత్యనారాయణ,మాజీ సర్పంచ్ గూగులోతు వీరబాబు,తెలంగాణ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి ఎండి షోయబ్,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు

జనసముద్రం న్యూస్ ప్రతినిధి చింతకాని ఏప్రిల్ 22చింతకాని మండలం నాగిలిగొండ గ్రామంలో మండల నాయకులు గడ్డం శ్రీనివాసరావు కుమార్తె వివాహ వేడుకకు కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు డా.కోట రాంబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి వారికి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కొండపల్లి శేఖర్ రెడ్డి, కన్నెబోయిన సీతారామయ్య, మందడపు శ్రీను, ఎంపిటిసి చాట్ల భగవాన్, మాజీ సర్పంచ్ ఛాట్ల సురేష్, ఉపేంద్ర, కొల్లి పుల్లయ్య, వెంకటి, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.



## కొండపల్లి కేశవరావు సతీమణి యొక్క భౌతికయానికి ఘన నివాళులర్పించిన మానుకోట ఎమ్మెల్యే, డాక్టర్!! మురళి నాయక్

మహబూబాబాద్ ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22 మహబూబాబాద్ పట్టణ కేంద్రంలోని 18వ వార్డుకు సంబంధించిన ప్రముఖ సీనియర్ న్యాయవాది కొండపల్లి కేశవరావు సతీమణి సంధ్యారాణి అకాల మరణం చెందడంతో వారి యొక్క భౌతికాయానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ , అర్బన్ అధ్యక్షులు ఘనపురం అంజయ్య , ఎడ్ల రమేష్ జిలుగుల భాస్కర్ యాదవ్ కార్యక్రమంలో 18వ వార్డు సంబంధించిన నాయకులు ప్రముఖులు యూత్ నాయకులు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు




## కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేసిన వెలిచాల రాజేందర్ రావు

చొప్పదండి/కరీంనగర్ (జనసముద్రం న్యూస్):కరీంనగర్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నామినేషన్ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మానకొండూర్ శాసనసభ్యులు సభ్యులు డా.కవ్వంపల్లి సత్యనారాయణ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం హుజురాబాద్,కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గాల ఇంచార్జిలు వోడితల ప్రణవ్ పురుమల్ల శ్రీనివాస్ లతో కలిసి కరీంనగర్ ఎన్నికల రిటర్నింగ్ అధికారి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వద్ద నామినేషన్ దాఖలు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు.



## భువనగిరి బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ నామినేషన్ కార్యక్రమానికి హాజరైన మాజీ మంత్రి జగదీశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి కలెక్టరేట్ కార్యాలయంలో మాజీ మంత్రి సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్వర్ రెడ్డి,జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి,మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి,చిరుమర్తి లింగయ్య,లతో కలిసి భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ మరో సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ అధికారికి అందజేశారు.



## కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థిగా నామినేషన్ వేసిన రాజేందర్ రావు మద్దతుగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుని అధ్వర్యంలో ర్యాలీగా ఆటోలో తరలిన జనం

చొప్పదండి(జనసముద్రం న్యూస్):కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి వెలిచాలా రాజేందర్ రావు నామినేషన్ సందర్భంగా పట్టణ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చొప్పదండి పట్టణం నుండి 100 ఆటోలతో దాదాపు వెయ్యి మందిని తరలించడం జరిగింది.. ఈ ర్యాలీకి జెండా ఊపి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ముద్దం తిరుపతి గౌడ్ మున్సిపల్ చైర్మన్ నీరజ భూమారెడ్డి కౌన్సిలర్ మానస గంగయ్య గౌడ్ జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కడారి శంకర్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం రమేష్ గౌడ్ యూత్ నాయకుడు మిర్యాలపురం చందు కనుమల రాజశేఖర్ పట్టణ కిసాన్ బోడిగే తిరుపతి పట్టణ మహిళా అధ్యక్షురాలు గుంటి సరూప గోస్ట్ లో కొమురయ్య మాజీ సర్పంచ్ గుంటి మల్లయ్య జహంగీర్ యామ తిరుపతి చిన్న శంకర్ పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



జనసముద్రం న్యూస్ గాంధారి ఏప్రిల్ 21 గాంధారి మండలం పెట్ సంఘం గ్రామంలో నిన్న రాత్రి దాదాపు 9:30 గంటలకు సమయంలో పెట్ సంఘం గ్రామానికి చెందిన సాలె కిషన్ వయసు 50 సంవత్సరాలు బహిర్భూమికై ఇంటి దగ్గరలో రోడ్డు పై నడుచుకుంటూ వెళ్తుండగా వెనుక నుంచి షెట్పల్లి గ్రామానికి చెందిన క్రిట్ట పోశయ్య బజాజ్ %జు%-100 బైక్ నడుపుతున్న వెనకనుంచి టక్కరు ఇవ్వడం వల్ల తలకు చేతులకి కాళ్ళకి తీవ్ర రక్త గాయాలు కాగా వెంటనే 108 లో నిజామాబాద్ ఆసుపత్రికి తీసుకుపోయి అక్కడి నుంచి వేరే ఆసుపత్రి కి చికిత్సకు వెళ్తుండగా సోమవారం మధ్యాహ్నం 1:30 గంటలకు చనిపోయాడు. మృతుని భార్య సాలే గంగమని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని గాంధారి ఎస్సై ఆంజనేయులు తెలిపారు



## మాజీ సీఎం కెసిఆర్ రోడ్ షో కార్యక్రమానికి స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

యాదాద్రి భువనగిరి జిల్లా ఏప్రిల్.22,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలో మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు హాజరయ్యే రోడ్ షో కార్యక్రమానికి జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి గాంధీ పార్క్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు స్థలాన్ని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎనబోయిన ఆంజనేయులు, పట్టణ పార్టీ అధ్యక్షులు,ఏవి కిరణ్ కుమార్,మండల పార్టీ అధ్యక్షులు జనగాం పాండు,పట్టణ కార్యదర్శి, రచ్చ శ్రీనివాస్ రెడ్డి,పట్టణ నాయకులు ,తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో ప్రధామశ్రేణిలో ఉత్తీర్ణుడైన బాల సన్నీ





జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 22 పుల్లల చెరువు.మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల కుచెంది న లాగా.బాల సన్నీ 550 మార్కులు సాధించి మండలంలో ప్రదముడు గా,పిడికిటివానిపల్లి హైస్కూలు కు చెందిన ఎస్.మౌనికదుర్గ 539 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం లో నిలిచింది.మండలంలోని మర్రివేముల జడ్పి ఉన్నతపాఠశాలలో పదవత రగతి పరీక్షలకు 35 మంది హాజరుకాగా 22మంది ఉత్తీర్ణులుకాగా,పుల్లల చెరువు హైస్కూలులో 90 మంది విద్యార్థులకు గాను 85 మంది,పిడికిటివాని జిల్లాపరిషత్ హై స్కూలులో 100 మందికి గాను 83 మంది,పుల్లల చెరువు కెజిబివి లో 55 మందికిగాను 52 మంది,గారపెంట ఆశ్రమపాఠశాలలో 16 మందికి గాను 11 మంది,మురికిమల్ల ఆశ్రమపాఠశాలలో 24 మందికిగాను 21,ముటుకు ల సిద్దార్థ స్కూలులో 91 మందికి గాను 91 మంది ఉత్తీర్ణులయ్యారని ఎంఈవో 1 శామ్యూల్ జాన్ తెలిపారు.

# బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వం

### కాంగ్రెస్ ను భారీ మెజారిటీతో గెలిపించాలి.

### పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ.





జనసముద్రంన్యూస్:లక్షెట్టిపేట్ :ఏప్రిల్ 22: బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పనిచేసేది కాంగ్రెస్ ప్రభుత్వమని,కాంగ్రెస్ అభ్యర్థిగా తనను భారీ మెజారిటీతో గెలిపించాలని పెద్దపెల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సోమవారం స్థానిక ఎస్ పీ ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన కాంగ్రెస్ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే ప్రేంసాగర్ రావు ఆధ్వర్యంలో టిఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి వంశీకృష్ణ హాజరై మాట్లాడారు.ఈ సందర్భంగా ప్రేమ్ సాగర్ రావు మాట్లాడుతూ....... ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. అదేవిధంగా పెద్దపల్లి ఎంపీ అభ్యర్థిగా గడ్డం వంశీకృష్ణను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ..... టిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అన్యాయాలు, అక్రమాలు ప్రజలందరికీ తెలిసినవే ఈనాడు కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షాన నిలుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి నిరూపించారని తెలిపారు .అనంతరం పెద్దపల్లి ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ మాట్లాడుతూ...... గతం బీఆర్ఎస్ ప్రభుత్వం లో ఏలాంటి అభివృద్ధి జరగలేదన్నారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం లో బడుగు బలహీన వర్గాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తామన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పీడిత ప్రజల విముక్తి కి సిపిఐ (ఎం-ఎల్) చారిత్రక అవసరం




మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ ఏప్రిల్ 22సిపిఐ ( ఎమ్మెల్ ) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా బట్టు అంజయ్య భవనంపై ఎర్రజెండా ఆవిష్కరణ! మార్క్సిస్టు మహా ఉపాధ్యాయులు కామ్రేడ్ లెనిన్ 154వ జయంతి మరియు, సిపిఐ (ఎం-ఎల్) 55వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని బట్టు అంజయ్య స్మారక భవనంపై సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న ఎర్రజెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ (ఎం-ఎల్) న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ మండల వెంకన్న మాట్లాడుతూ,1969, ఏప్రిల్ 22న సీపీఐ, సీపీఎం పార్టీలు అనుసరించిన రివిజనిస్ట్,నయా రివిజనిస్ట్ విధానాలను తిరస్కరించి చంద్ర పుల్లారెడ్డి, చారు మజుందార్,తరిమేల నాగిరెడ్డి, దేవులపల్లి ల నాయకత్వం లో సీపీఐ ఎం-ఎల్ పార్టీ ని స్థాపించారని అన్నారు.పిడుతుల పక్షాన నిలబడి,దొరలు, పటేల్, భూస్వాములకు వ్యతిరేకంగా పోరాటం చేసినద ని అన్నారు. జీత గాళ్ల సమ్మె,కూలి రేట్ల పెంపు,సారా వ్యతిరేక పోరాటాలు జరిగాయని, భూ పోరాటాల ద్వారా లక్షల ఎకరాల భూముల ను ప్రజలకు పంచిపెట్టిం దని,పోడును గొట్టి గ్రామాలను నిర్మించిందని అన్నారు,ఈ క్రమంలో అనేక మంది విప్లవకారులు పీడిత ప్రజలకోసం తమ ప్రాణాలను తృణప్రాయంగా త్యాగం చేశారని తెలిపారు, దేశంలో పీడిత ప్రజల విముక్తి సీపీఐ ఎం-ఎల్ ద్వారానే సాధ్యం అవుతుందని అన్నారు. దేశంలో నరేంద్ర మోడీ పరిపాలనలో అన్ని వర్గాల ప్రజలు అవస్థలు పడుతున్నారని ఆయన అన్నారు. శ్రమకు తగిన ఫలితం రావాలని, ప్రజల మౌలిక సమస్యల పరిష్కరించబడా లని, ఒక మనిషి మరొక మనిషి దోపిడీ చేయని వ్యవస్థ కావాలని న్యూ డెమోక్రసీ పోరాడుతుందని ఆయన తెలిపారు. మార్క్సిస్టు మహాపాధ్యాయులు లెనిన్ జన్మదినం పార్టీ పుట్టిన రోజుగా నిర్వహించు కుంటున్నామని, ఆయన వివరించారు. పెట్టుబడిదారీ వ్యవస్థలో శ్రామిక వర్గం అడుగడుగునా దోపిడీకి అవమాన లకు గురవు తుందని, ఆయన అన్నారు . నరేంద్ర మోడీ సబ్కా వికాస్ నినాదం ఒక మాటల గారడి అని అన్నారు . భారతదేశం ప్రపంచంలోని 191 దేశాల జాబితాలో ఆకలి లో 107వ పర్యావరణంలో 108వ పత్రిక స్వేచ్ఛ లో 150 స్థానంలో ఉన్నదని యు ఎన్ డి పి వెల్లడించింద ని ఆయన తెలిపారు. సమస్త సంపద సృష్టించే రైతు, కార్మికుల వద్ద కేవలం మూడు శాతం మాత్రమే సంపద ఉందని ఆక్స్ఫాం నివేదిక వెల్లడించిం దని ఆయన తెలిపారు. మోడీ సర్కార్ లౌకిక విలువలని విస్మరించి, ప్రజాస్వామ్యాన్ని పాతర వేసి ఫాసిస్టు విధానాలతో పరుగులు తీస్తున్నారని ఆయన అన్నారు. కనుక కార్మికులు, రైతులు ఐక్యంగా శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి, సమ సమాజ స్థాపన కై ముందుకు సాగాలని పిలుపునిచ్చారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ హాలావత్ లింగన్న సబ్ డివిజన్ కార్యదర్శి కామ్రేడ్ ఎస్కే బాబన్న డివిజన్ నాయకులు సామ పాపయ్య తెలబోయిన లక్ష్మయ్య కుక్కమూడి యాకయ్య ఎండి జబ్బార్ ఎండి కవిత అలీ ఏకాంబరం వేణు సురేష్ పాల్గొన్నారు

# పదవ తరగతి ఫలితాలలో ఎంవిఆర్ స్కూల్ ప్రభంజనం



జనసముద్రం న్యూస్, కొయ్యలగూడెం మండల రిపోర్టర్, ఈ.మనోహర్ , ఏప్రియల్ 22,ఏలూరు జిల్లా, కొయ్యాలగూడెం మండలం , సరిపల్లి గ్రామంలో ఎంవిఆర్ స్కూల్ విద్యార్థులు విజయసంకేతం చూపుతున్న దృశ్యం. పదవ తరగతి పరీక్షా ఫలితాలలో సరిపల్లి ఎంవీఆర్ స్కూల్ ప్రభంజనం సృష్టించింది. సోమవారం విడుదల చేసిన పరీక్షా ఫలితాలలో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విభాగం నుంచి మండలం ఫస్ట్ ర్యాంకు నుండి ఆరవ ర్యాంకు వరకు (ద్వితీయ స్థానం మినహా) వరుస స్థానాలు కొల్లగొట్టింది. మొత్తం 15 హైస్కూల్స్ గాను 799 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరయ్యారు. మొత్తంగా 606 మందు విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఇందులో మండలం ఫస్ట్ మద్దు జీవన సాయి శ్రీ 588 మార్కులతో టాపర్ గా నిలిచింది. అనంతరం మండల స్థాయిలో 584 మార్కులతో మెట్ట నాగ లోహిత్ వెంకటస్వామి తృతీయ స్థానం, 581 మార్కులతో దోరేపల్లి అలేఖ్య, 580 మార్కులతో ఉమ్మడిగా అడపా సత్య శ్రీ, కర్రెడ్ల యశ్వంత్ గుణశేఖర్, వరుస స్థానాలలో నిలిచారు. ఎంవిఆర్ స్కూల్ నుండి పరీక్షలు రాసిన 91 మంది విద్యార్థులలో ఐదుగురు 580 మార్కులు పైగా సాధించి రికార్డు సృష్టించారు. 570 మార్కుల పైబడి 14 మంది, 560 మార్కులు పైబడి 18 మంది, 550 మార్కుల పైబడి 17 మంది 500 మార్కులు పైబడి 56 మంది ఉత్తీర్ణులయ్యారు.

## వీధికి వెలగని దీపాలు పట్టించుకోని అధికారులు అంధకారంలో గ్రామస్తులు

జన సముద్రం న్యూస్ గాంధారిఏప్రిల్ 21గాంధారి మండల రామలక్ష్మణ పల్లి గ్రామంలోని వీధి దీపాలు కరువైపోయాయి సర్పంచులు వారి చెక్ పవర్ పోయినందున గ్రామం అంధకారంగా మారింది గ్రామస్తులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా ఫలితం లేకపోయింది దీనికి తోడుగా అడపాదడపా వర్షాలు కురవడంతో వాతావరణం చల్లబడి పాములు మరియు తేలు ఇండ్లలోకి వస్తున్నాయని గ్రామస్తులు వాపోతున్నారు ఇకనైనా అధికారులు చొరవ తీసుకొని వీధి దీపాలు పెట్టించగలరని కోరుతున్నారు



## ప్రాంతాభివృద్ధికి సమిష్టిగా కృషి చేద్దాం

జనసముద్రంన్యూస్, ఏప్రిల్ 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల.మాచర్ల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసేందుకు కలిసి రావాలని ఎన్డీఏ కూటమి అభ్యర్థి జూలకంటి బ్రహ్మారెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మాచర్ల మండల పరిధిలోని రెడ్డి సామాజిక వర్గానికి చెందిన 50 కుటుంబాల వారు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు వీరందరికీ జూలకంటి బ్రహ్మారెడ్డి పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. మాచర్ల నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలకు సాగు తాగు నీరు ప్రాజెక్టును నిర్మించుకుందామని అన్ని గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసుకుందామని ఆయన అన్నారు ఎన్ డి ఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత మండల కేంద్రాలలో యువత నైపుణ్యాన్ని పెంపొందించేందుకు నైపుణ్యాభివృద్ధి కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు వారికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు గ్రామంలోని ప్రతి ఇంటికి నీటి కొళాయి ఏర్పాటు చేస్తామన్నారు ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సదుపాయాలు అందించేందుకు కృషి చేస్తామన్నారు ఇంటర్ కళాశాలలతో పాటు విద్యారంగాన్ని పెంపొందించేందుకు అవసరమైన వనరులను ఏర్పాటు చేస్తామని తెలిపారు.



## టీడీపీ వస్తేనే మహిళలకు న్యాయం జరుగుతుంది

### - ఇదే మాట నియోజకవర్గంలో ప్రతి మహిళ నుంచి వినిపిస్తోంది

### జూలకంటి శోభారాణి , నాగార్జున రెడ్డి



జనసముద్రం న్యూస్ , ఏప్రిల్ 22, పల్నాడు జిల్లా, మాచర్ల నియో జకవర్గం, మాచర్ల .తెలుగుదేశం పార్టీ అధి కారంలోకి వస్తేనే ప్రతి మహిళకు న్యాయం జరుగు తుందని.. ఇదే మాట ప్రతి చోట వినిఏ స్తోందని మాచర్ల తెదేపా ,జనసేన ,బిజెపి అభ్యర్థి జూలకంటి బ్రహ్మానందరెడ్డి స తీమణి జూలకంటి శోభారాణి కుమా రుడు జూలకంటి నాగార్జున రెడ్డి అన్నారు. మాచర్ల పట్టణంలోని 19,20 వార్డులలో విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డుల్లో ప్రతి ఇంటికీ వెళ్లి బాబు సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించారు. ముఖ్యంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, ఏటా మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా ఇవ్వడం, ఇంట్లో ఎంత మంది పిలల్లు ఉన్నా అందరికీ అమ్మకు వందనం, అలాగే ప్రతి నెల 15వందల ఆర్థిక సాయం వంటి వాటి గురించి వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ .. ప్రజల నుంచి వస్తున్న స్పందన చూస్తుంటే మేము భారీ మెజార్టీతో గెలవడం ఖాయమనిపిస్తోందన్నారు. ముఖ్యంగా మహిళలంతా టీడీపీ పాలన కోసం ఎదురు చూస్తున్నట్టు స్పష్టంగా అర్థమవుతోందన్నారు. వై సి.పి ప్రభుత్వంలో తమకు ఎలాంటి మంచి జరగలేదని.. గతంలో టీడీపీ హయాంలో ఇచ్చిన పథకాల గురించి చర్చించు కుంటున్నారన్నారు. వారంతా మే 13 కోసం ఎదురు చూస్తున్నారని.. ఈసారి కచ్చితంగా మాచర్లలో టీడీపీ జెండా ఎగురుతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కుమారి,అనురాధ, శాంతి, నాగలక్ష్మి, దుర్గ , మంగమ్మ, లాల్ కృష్ణ, వినోద్, లక్ష్మణ్, బత్తిన రమేష్, భీమవరపు శీను, మాచర్ల వాసు, పుల్లారావు , శ్రీహరి పలువురులు పాల్గొన్నారు.

## కెజిబివి లో 94 శాతం ఉత్తీర్ణత





జన సముద్రం న్యూస్,ఏప్రిల్ 22 పుల్లల చెరువు మండల కేంద్రమైన పుల్లల చెరువు లోని కెజిబివి పాఠశాలలో పదవ తరగతి పరీక్షలలో 94 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ లిల్లీప్రకాశవాని తెలిపారు. 55 మంది పరీక్ష కు హాజరుకాగా 52 మంది ఉత్తీర్ణులైనట్లు ఆమె తెలిపారు. పాఠశాలలో ఆర్. అఖిల 508,ఎం. సుజాత 502 మార్కులు సాధించారని ఆమె తెలిపారు.



## బీఆర్ఎస్ కు షాక్ : ఎమ్మెల్యే సమక్షంలో చేరిన సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి

తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్ సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తుంగతుర్తి మండలం గానుబండ గ్రామానికి చెందిన మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు నల్లు రామచంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఎమ్మెల్యే మందుల శామ్యూల్ సమక్షంలో చేరడం జరిగింది బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. బీఆర్ఎస్ నాయకుడు సోమవారం కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ ఆధ్వర్యంలో స్థానిక శాసనసభ్యులు మందుల శామ్యూల్ సమక్షంలో మద్దిరాల మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా నల్ల రామచంద్రారెడ్డి మాట్లాడుతూ%ౌ%రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు, నియోజకవర్గాల అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్టు ప్రకటించారు. తనతో పాటు మరి కొంతమంది బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ లో చేరినట్లు తెలిపారు.



## ఒక్క రూపాయి రుణమాఫీ చేయని వెన్నుపోటు పొడిచిన చంద్రబాబు నాయుడు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ రేట్లు 22 ఏప్రిల్ 22 :-లిమహిళలకు డ్వాక్రా , ఒక్క రూపాయి ఋణ మాఫీ చెయ్యని మోసగాడు, వెన్నుపోటు దారుడు చంద్రబాబు మళ్ళీ అలవికాని హామీలతో మరొక సారి మహిళలను మోసం చెయ్యడానికి వొస్తున్న మోసలకు, అబద్దలకు బ్రాండ్ అంబాసిడర్ చంద్రబాబుని నమ్మొద్దని, ఇచ్చిన హామీలు పూర్తిగా అమలు చేసి ఓట్లడిగే జగన్ మోహన్ రెడ్డికి మహిళలంతా అండగా వుండాలని మాజీ ఉప ముఖ్య మంత్రి, వై. ఎస్. ఆర్. సి. పి. జిల్లా అధ్యక్షులు ఆళ్ల నాని పిలిపునిచ్చారు. సోమవారం 7డివిజన్ కార్పొరేటర్ పిల్లంగోళ్ళ శ్రీదేవి, రాష్ట్ర సాహిత్య మండలి చైర్మన్ పిల్లంగోళ్ళ శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో బెనర్జీ పేటలో మాజీ ఉపముఖ్యమంత్రి ఆళ్ల నాని ఎన్నికల ప్రచారయాత్ర జరిగింది. వై. ఎస్. ఆర్. సి. పి. కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని, ఆళ్ల నానికి ఘన స్వాగతం పలికారు. ఇంటింటా హారతులతో పూల వర్షం కురిపించారు. ఆళ్ల నాని ఇంటింటికి తిరుగుతూ మోసపూరిత హామీల ఇచ్చే తెలుగుదేశం పార్టీని నమ్మొద్దని, పేదలకు సంక్షేమం అందించే జగనన్న కు మద్దతూ గా ఫ్యాన్ గుర్తుకే ఓటేయ్యాలని కోరారు.

# జమ్మికుంట లో బి ఆర్ ఎస్ కి బిగ్ షాక్



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 22 ఏప్రిల్ కాంగ్రెస్ పార్టీలో చేరిన మైనార్టీ నాయకుడు... ఫజల్ రెహమాన్. కరీంనగర్ జిల్లాలోని హుజురాబాద్ నియోజకవర్గం లో గల ప్రముఖ వ్యాపార కేంద్రం జమ్మికుంట మున్సిపాలిటీ లో మైనార్టీ నాయకుడు "ఫజల్ రహమాన్" బిఆర్ఎస్ పార్టీ కి గుడ్ బై చెప్పి కాంగ్రెస్ కండువా కప్పుకోవడం జరిగింది. జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ధర్మారం గ్రామానికి చెందిన మహమ్మద్ ఫజలుల్ రహమాన్ తో పాటు ఆ గ్రామానికి చెందిన ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పోలు బిక్షపతి, పోలు వెంకటేష్, రామన్నపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉపసర్పంచ్ గోర్నకొండ రాజు తదితరులు ఈరోజు ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరందరికీ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫజలుల్ రెహమాన్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ గారి నాయకత్వంలో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీకి పేరు ప్రతిష్టలు తీసుకువస్తామని, కాంగ్రెస్ పార్టీ ఏ బాధ్యతలు అప్పచెప్పిన సమర్ధవంతంగా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో హమాలీ వర్కర్స్ లేబర్ యూనియన్ అధ్యక్షుడు ఓల్లాల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ హుజురాబాద్ నియోజకవర్గం మహమ్మద్ సలీం పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మారపల్లి శ్రీనివాస్, మేడి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చలేని కాంగ్రెస్

**అన్ని వర్గాల ప్రజలను ఆదుకున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం...**

**కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను నట్టేట ముంచింది**

**తెలంగాణను సాధించుకొని అభివృద్ధి చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది**

**ఈనెల 24న సూర్యాపేటలో మాజీ ముఖ్యమంత్రి ,**

**బిఆర్ఎస్ అధినేత కేసీఆర్ పర్యటన విజయవంతంలి**

**కోదాడ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్**

**పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్**







జనసముద్రం న్యూస్ మునగాల ప్రజాపాలన కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడో మర్చిపోయిందని,పార్టీ చేరికల మీద ఉన్న దృష్టి ప్రజల సమస్యల పరిష్కారంపై లేదని లికోదాడ నియోజకవర్గం ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ , పార్లమెంట్ ఎన్నికల పరిశీలకులు కటికం సత్తయ్య గౌడ్. అన్నారు. సోమవారం మునగాల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....పార్టీ చేరికల మీద ఉన్న శ్రద్ధ ప్రజల సమస్యల మీద కాంగ్రెస్ కు లేదు. డిసెంబర్ 9 పోయి 4 నెలలు అయింది..ఇచ్చిన హామీలు ఏమైనయ్ సిఎం .రైతులకు నట్టేట ముంచి,%శ్రీ% కష్టాలపాలు చేసిన చరిత్ర కాంగ్రెస్ ప్రభుత్వానిది. రెండు లక్షల రుణమాఫీ ఎటుపోయింది..మహిళలకు ఇస్తానన్న 2500 ఎటుపోయాయ్..తులం బంగారం ఏటుపోయింది..కాంగ్రెస్ మోసాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు పిలుపు. కాంగ్రెస్ పాలనకు..బిఆర్ఎస్ పాలనకు తేడా ఏంటో ప్రతి కార్యకర్త భాద్యతగా ప్రజలకు వివరించాలి. గత ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను కార్యకర్తలు గ్రహించి ఈ ఎన్నికల్లో ముందుకెళ్లాలి. ప్రతి కార్యకర్త భాద్యతగా గడప గడపకు వెళ్లి కారు గుర్తుకు ఓటువేయాలని ప్రజలను అడగాలన్నారు. ప్రజల్లో కాంగ్రెస్ ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చింది. కేసీఆర్ పాలనే బాగుండేదని గ్రామాలలో చర్చ జరుగుతున్నది. ఇచ్చిన హామీల నెరవేర్చని కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంపి ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పడానికి సిద్దంగా ఉన్నారు. పార్టీలో ఉండి ఉన్నతమైన పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీకి ద్రోహం చేసిన వారిని ప్రజలు విశ్వసించారు. నల్గొండ పార్లమెంట్ ఎన్నికల్లో కార్యకర్తల కృషితో బిఆర్ఎస్ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం కృషి చేయాలి .కోదాడ నుండి భారీ మెజార్టీ ఇవ్వాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్, మండల పార్టీ అధ్యక్షులు తొగరు రమేషు, సొసైటీ చైర్మన్లు కందిబండ సత్యం, సీతారాములు, రామ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి ఎలక వెంకట్ రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# 25న మాజీ సీఎం కేసీఆర్ సభను జయప్రదం చేయండి

## మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య



తుంగతుర్తి ప్రతినిధి ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల కేంద్రంలో స్థానిక పార్టీ కార్యాలయంలో పత్రిక విలేకరుల సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య మాట్లాడుతూ.....పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఈ నెల 25 న భువనగిరి జిల్లా కేంద్రం లో జరిగే రోడ్ షో.. తలపెట్టడం జరిగింది కార్యక్రమాన్ని పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్య లో హాజరై జయప్రదం చేయాలనీ.. అలాగే ప్రతి ఒక్క కార్యకర్త పార్లమెంట్ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం పనిచేయాలని కోరారు వచ్చే నెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో బారాస విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు ఇప్పటికే ప్రజలలో కాంగ్రెస్ ప్రభుత్వం మీద వచ్చిన వ్యతిరేఖత ను మన పార్టీ అభ్యర్థులకు కలిసి వచ్చే అంశం దాని అందిపుచ్చుకొని నాయకులు కార్యకర్తలు పని చేయాలని అన్నారు.. రాష్ట్రం లో రాజకీయ అధికారమార్పిడి జరిగిన ప్రతి సారి వివిధ పార్టీ ల నుండి వలసలు పోవడం సహజమని అన్నారు.. బి ఆర్ ఎస్ కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని.. కార్యకర్తలను.. నాయకులను కాపాడడం కోసం మన మాజీ శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిశోర్ కుమార్ సిద్ధంగా ఉన్నాడని అన్నారు.. మన పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వ%శీ% అంతా మనల్ని ఆదుకోవడం కోసం సిద్ధంగా ఉందని అన్నారు.. ఈ కార్యక్రమంలో.....జిల్లా నాయకులు గుండగాని కవిత రాములుగౌడ్.. దశరద.. గోపగాని శ్రీను. మల్లెపాక వెంకన్న. తడకమళ్ల రవి. బొంకూరి మల్లేష్. వెంకటేష్. సాయి కిరణ్. మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు

# జనసేన పార్టీ అభ్యర్థి "అరవ శ్రీధర్ కి "..కనివిని ఎరగని ఘన స్వాగతం పలికిన కోడూర్ పట్టణం ఒకటో వార్డు.. రెండో వార్డు ప్రజలు

**అన్నపూర్ణాదేవి ముక్క వరలక్ష్మీ వారిని.. తన ఇంటి ఆడపడుచుల, భావించి ఘన స్వాగతం పలికిన రైల్వేకోడూరు ఒకటో వార్డు, రెండో వార్డు పట్టణ ప్రజలు**

**'డేర్ అండ్ డైనమిక్".. తెలుగుదేశం యువ నాయకుడు "ముక్క సాయి వికాస్ రెడ్డికి".. పూలబాట వేసి గజమాలతో ఘన స్వాగతం పలికిన అభిమానులు**

**ఐదు మండలాల్లో... రోజురోజుకు పెరుగుతున్న ఎన్డీఏ ఉమ్మడి పార్టీకి ప్రజల ఆదరణ**

అన్నమయ్య జిల్లా ఇన్చార్జి న్యూస్ రిపోర్టర్ ఏప్రిల్ 22 జనసముద్రం న్యూస్అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గంలోకోడూరు పట్టణం నందు పాత బజార్,వార్డ్ నెంబర్ 1, మరియు వార్డ్ నెంబర్ 2,ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరించిన తెలుగుదేశం ఇంచార్జ్ ముక్కా రూపానంద రెడ్డి వారి సతీమణి "అన్నపూర్ణాదేవి ముక్కా వరలక్ష్మి వారు".., డేర్ అండ్ డైనమిక్ టిడిపి యువ నాయకుడు "ముక్కా సాయి వికాస్ రెడ్డి" .. , ఎన్డీఏ కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి "అరవ శ్రీధర్ " వారు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఆంజనేయ స్వామి గుడి వీధులు ఒకట వ వార్డు, మరియు రెండవ వార్డ్, జనసేన నినాదాలతో ఇండ్ల పైకి ఎక్కి జనసేన జిందాబాద్ ఆర్వ శ్రీధర్ జిందాబాద్ ముక్కా వారి నాయకత్వం జిందాబాద్ అన్నపూర్ణాదేవి వరలక్ష్మి అమ్మవారు జిందాబాద్ అంటూ ...కులమత బేధ విచక్షణ లేకుండా వీధులన్నీ తెలుగుదేశం జెండాలతో బిజెపి జెండాలతో జనసేన జెండాలతో యాత్ర మొదలైనట్టు అనిపించే విధంగా కనివిని ఎరగని రీతిలో దాదాపుగా 500 నుండి 800 పై శిలుకా అభిమానులు రావడం ఈ అభిమానులను చూడడానికి వందల సంఖ్యలో పక్కన ఉన్నవారు రావడం సెల్ఫీలు తీసుకోవడం విసిక ఏస్తే రాలనంత విధంగా ఆ రెండు వార్డులు జనంతో నిండిపోయారు ఆకాశంలో భానుడు 11 గంటలకే 40 డిగ్రీల పైబడి ఎండ కాస్తున్న ఆ ఎన్డీఏ ఉమ్మడి మూడు జెండాలు చూస్తుంటే ముసలి వాళ్లు కూడా ఆ జెండా లను పట్టుకుని నడవాలి అనిపించేలా ఆనందముతో చిందులు వేస్తూ ప్రచారం సాగించారు, ఈ ప్రచారానికి రైల్వే కోడూరు పట్టణం లో ఉన్నటువంటి జనసేన నాయకులు, కార్యకర్తలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల నాయకులు కూడా పాల్గొనడం జరిగింది..ఎర్రటి ఎండను కూడా లెక్కచేయకుండా.. రోడ్లు కూడా లేని పల్లె ప్రజల వద్దకు, ఏటి మార్గాన నడిచి వెళ్లి, వాళ్ల బాగోగులు తెలుసుకున్న మరో "ఝాన్సీ లక్ష్మీబాయి".. ముక్క శిరీష రెడ్డిగెలుపే లక్ష్యంగా దూసుకుపోతున్న కూటమి సైన్యం రైల్వేకోడూరు మండలం చియ్యవరం పంచాయతీ ,జంగిటి వారిపల్లి ,హరిజనవాడ,మోల్కలపాడు,హరిజానవాడ,బల్లెపల్లి ,ముత్రాసిపల్లి ,వడ్డేపల్లి, గ్రామంలో డోర్ టు డోర్ ప్రచారం లో భాగంగా ఎన్డీఏ కూటమి ప్రవేశపెట్టిన పథకాల గురించి ప్రజలకు వివరిస్తున్న లిరైల్వే కోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్క రూపానంద రెడ్డి వారి కోడలు తెలుగుదేశం యువజన నాయకురాలు "ముక్క శిరీష రెడ్డి వారు" పాల్గొనడం జరిగినది ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన ,బిజెపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరాభిమానులు, మహిళా మరియు జనసేన పార్టీ కన్వీనర్ వెంకటేష్,ఏస్ వి గోపాల్ , అనితా దీప్తి ,వాసుదేవ రెడ్డి, మాజీ ఎంపీటీసీ బంకాపురపు మహేష్, చంద్రపు వెంకటరమణ, మండల పార్టీ ప్రెసిడెంట్ కొమ్మ శివ, తేనెపల్లి చిన్న, ఆకిపాటి సుకుమార్ రెడ్డి, చెంగల్ రాయుడు, జగదీష్, వెంకటేష్,సర్పంచ్ సాలా పక్షి చంద్రశేఖర్, శ్రీ రామచంద్రయ్య, కొండేటి చలపతి, చింతకింది రామచంద్రయ్య, మంకు వెంకటేష్, కొండేటి చలపతి, కొండేటి నరేష్, పి భాస్కర, కే సుబ్రహ్మణ్యం, మరి సుబ్బరాయుడు, జయచంద్ర, కొండేటి వెంకటరమణ, పగడాల మని ప్రసాద్, మాదాస నరసింహ, సవరం సాయినాథ్, శ్రీకారం ప్రకాష్, నారాయణ, మహి మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

